క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

జామి: మండలంలోని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు చేసి, అనంతరం వివిధ పుష్పాలతో అలంకరించారు. భక్తులు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



సాయిబాబాకు పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

గజపతినగరం: పురిటిపెంట గ్రామంలో మారుతీనగర్ కాలనీలోని షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు సాయి బాబాకు పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ధర్మకర్త పి.జె.జి.మోహన్‌రావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు దొగ్గ దేవుడు బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రేగ సురేష్(గోవింద), కార్యదర్శి సుధాకర్ పట్నాయక్, కోశాధికారి నాగభూషణం, సభ్యులు బి.ప్రసాద్,దామోదరరావు బాబాకు పూజ లు చేశారు. మధ్యాహ్నం వెయ్యిమందికి అన్నదానం చేశారు. పురిటిపెంట ఎంపీటీసీ సభ్యురాలు రేగ లత తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



ఈఓ వాసుకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న గర్భాం మేజర్ పంచాయతీ వలంటీర్లు

మెరకముడిదాం: మండలంలోని గర్భాం మేజర్ పంచాయతీ సచివాలయం పరిధిలో ఉన్న వలంటీర్లు 38 మంది, బుధరాయవలస సచివాలయం పరిధిలో 15 మంది వలంటీర్లు ముకుమ్మడిగా శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు గర్భాం వలంటీర్లు గర్భాం ఈఓ వాసుదేవరావుకు, బుధరాయవలస వలంటీర్లు బుధరాయవలస పంచాయతీ కార్యదర్శి షర్మిలకు రాజీనామా పత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తమకు అప్పజెప్పిన బృహత్తర కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తుంటే టీడీపీ నాయకులు తమపై తప్పుడు ఫిర్యాదులు చేయడం తగదన్నారు. అందుకే రాజీనామాలు సమర్పించినట్లు చెప్పారు.

వైద్యసేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

లక్కవరపుకోట: ప్రజలకు వైద్యసేవలు అందించడంలో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ ఎస్.భాస్కర రావు హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో లక్కవరపుకోట, వేపాడ, బొద్దాం, కళ్లేపల్లి పీహెచ్‌సీల వైద్య సిబ్బంది తో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతీ పీహెచ్‌సీలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందుల నిల్వలు ఉండాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు వేయించుకున్న వారి వివరాలను యు-విన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ నుంచి మలేరియా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి,ఆ ప్రాంతాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.అలాగే ఈనెల 13వ తేదీన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆరోజు పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా పీహెచ్‌సీల వైద్యులు అనిల్‌కుమార్, ధరణి, అజయ్, తేజ, రమాదేవి, జిల్లా సహాయ మలేరియా అధికారి డి.వి.రమణ, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జగన్ అంటే ఓ భరోసా..

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అంటే పేదలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఓ భరోసా అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వీలుపర్తి గ్రామంలో ఎమ్మె ల్యే కడుబండి శ్రీనివాసరావుతో పాటు ఆయన భార్య డాక్టర్ మధు, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, మండల నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. పాద యాత్రలో పేదల కష్టాలను చూసిన జగన్ మోహన్‌రెడ్డి 2019లో సీఎం అయిన తర్వాత వారికి అన్ని విధాలా భరోసా కల్పించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని ఆదేశించి ఎమ్మెల్యేలను 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం పేరుతో ప్రతి ఇంటికీ పంపిచారని గుర్తు చేశారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కా ర్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్య ల్లో అధిక శాతం పరిష్కరించామని వివరించారు.నియోజకవర్గంలో పలు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన లలితకుమారి మీ సమస్యలు తెలుసుకునేందుకు ఎన్నిసార్లు మీ ఇళ్లకు వచ్చారని, మీ సమస్యలు ఏమైనా పరిష్కరించారా అని ప్రజలను ప్రశ్నించారు. వీలుపర్తి గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈనెల 13న జరగనున్న ఎన్నిక ల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎస్.కోట ఎమ్మెల్యేగా తనను, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని అధిక మెజార్టీతో గెలి పించాలని అభ్యర్థించారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ వీలుపర్తి పంచాయతీలో గిరిజన రైతులకు 96 పోడు పట్టాలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే శ్రీనివాసరావుకే దక్కుతుందని అన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు భార్య డాక్టర్ మధు, గిరిజన కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి మాట్లాడుతూ ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగనన్నకు అండగా నిలవాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను జగనన్న అమలు చేశారని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరి చారని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే ఇళ్ల వద్ద వలంటీర్ల ద్వారా పింఛన్ అందజేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. వలంటీర్లపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు లేనిపోని ఆరోపణలు చేయడమే కా కుండా, తన అనుచరులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, వలంటీర్ల సేవలను అడ్డుకున్నారన్నారు. జగన్ మళ్లీ సీఎం అయిన వెంటనే యథావిధిగా వలంటీర్ల సేవలు కొనసాగుతాయని, ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు.డీసీసీబీ చైర్మన్ చిన రామునాయుడు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, పార్టీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, స్థానిక నాయకులు గోకేడ సత్యంనాయుడు అప్పలనాయుడు, జోజిబాబు, సన్యాసిరావు, నరసింహమూర్తి, రావాడ వెంకటరావు, వెల్దాం,బొద్రవలస, చినదుంగాడ, పెద దుంగాడ, కొలికిపాలెం గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు భార్య మధు, వేదికపై స్వాతిరాణి, తదితరులు

ఐకమత్యంతో పనిచేస్తే విజయం



సమావేశంలో మాట్లాడుతున్న మజ్జి శ్రీనివాసరావు

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

గుర్ల: గ్రామ స్థాయిలో అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో పనిచేస్తే వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని ఆ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ డిప్యూటీ కో ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బూత్ స్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుని పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలన్నారు. ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణ, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదన రావు పాల్గొన్నారు.

పద్మశాలీలకు అండగా ఉంటాం



సమావేశానికి హాజరైన పద్మశాలీలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: పద్మశాలీలకు వైఎస్సార్‌సీపీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండ లంలోని సోంపురం జంక్షన్ సమీపంలో ఎస్.కోట నియోజకవర్గం పరిధిలోని ఎస్.కోట, వేపాడ, లక్కవరపుకోట, జామి, కొత్తవలస మండలాలకు చెందిన పద్మశాలీల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ పద్మశాలీల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని, మండలాల వారీగా సామాజిక భవనాలను నిర్మిస్తామన్నారు. అర్హత గల 50 ఏళ్లు నిండిన నేత కార్మికులకు పింఛన్ అందజేస్తామన్నారు. రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దొడ్డి రాంబాబు మాట్లాడుతూ పద్మశాలీలకు సహకార సంఘాలు ఏర్పాటు చేసి సభ్యత్వాలను కల్పించాలని కోరారు. అప్పుడే నేతన్నకు 50 ఏళ్లకే పింఛన్ వస్తుందన్నారు. అలాగే విద్యుత్ రాయితీ కల్పించా లని కోరారు. ప్రముఖ వైద్యురాలు పొట్నూరు వరలక్ష్మి, అయిదు మండలాల పద్మశాలీల సంఘం ప్రతినిధులు పి.జగ్గన్నాథం, ఎస్.వెంకట రావు, పి.నూకరాజు, వి. చెల్లయ్య, కె.భారతి, వి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మేలు చేశాం..

ఆశీర్వదించండి

- ఎన్నికల ప్రచారంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



కె.కృష్ణాపురంలో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



కె.కొత్తవలసలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, నాయకులు

దత్తిరాజేరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ మేలు జరిగిందని, గ్రామాలు అభివృద్ధి బాటపట్టాయని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. మండలంలోని కె.కృష్ణాపురం, కె.కొత్తవలస, పాచలవలస గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రచార సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో 600 పైచిలుకు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు వాటిలో ఏఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అన్ని వర్గాలకూ వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. మళ్లీ ఎలాగైనా అధికారం దక్కించు కోవాలనే ఉద్దేశంతో 2014లో మాదిరిగానే చంద్రబాబు అలవికాని హామీలు ఇస్తున్నారని, వారి మాయమాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 99 శాతం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు మంజూరు చేశామని, అవినీతి రహిత పాలన అందించామని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఈ ఐదేళ్లలో రూ.1,800 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. స్థానిక నాయకులు సుమల శ్రీను, సుమల గోవింద్, పాలూరి అప్పారావు, మండల ప్రజాప్రతినిధులే, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



రామాయవలసలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు



వైఎస్సార్‌సీపీలో కొనసాగుతామంటున్న సిరిదేవిపురం గ్రామస్తులు

మెరకముడిదాం: మండలంలోని రామాయవలస గ్రామానికి చెందిన 25 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్వ రమణరాజు, తాడ్డి వేణుగోపాల్, ఎస్.సీతారామరాజు, ఎస్.కిరణ్‌రాజు సమక్షంలో శనివారం రాత్రి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో గొర్లె చిన్నమ్మలు, వెంపడాపు సీతమ్మ, వెంపడాపు పైడితల్లి, మజ్జి నారాయణమ్మ, మజ్జి చిన్నమ్మలు, మజ్జి సరస్వతి, వెంపడాపు జయ, వెంపడాపు దయామణి, గొర్లె శ్రీదేవి, మజ్జి గౌరమ్మ, గొర్లె గౌరమ్మ, మతికాన ఆదిలక్ష్మి, మతికాన పార్వతి, జాడ రమణమ్మ, బమ్మిడి అప్పలనరసమ్మ, ముడిల లక్ష్మి, జమ్ము నారాయణ, జమ్ము కళ్యాణి, ఎలకల ఈశ్వరమ్మ, ముడిల అప్పలనరసమ్మ, ముడిల సూర్యనారాయణ, ముడిల ఆదినారాయణ, ముడిల అప్పలనాయుడు, దాసరి వెంకటలక్ష్మి, గొర్లె కురిమినాయుడు, తదితరులున్నారు. కార్యక్రమంలో గిడిజాల సింహాచలం, జమ్ము రమణ, తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా తీసుకెళ్లారు..

తెలుగుదేశం పార్టీ నాయకులు మమ్మల్ని మాట్లాడాలి రమ్మని బలవంతంగా తీసుకెళ్లి కండువాలు వేశారని, అయితే తామంతా వైఎస్సార్‌సీపీ మద్దతుదారులమేనని సిరిదేవిపురం గ్రామానికి చెందిన దూడి పెదపైడియ్య, దూడి అప్పమ్మ, దూడి సూర్యారావు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ, బెల్లాన చంద్రశేఖర్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పలనాయుడు, నాయకులు చిన్న, రాము, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ



ఎన్నికల సిబ్బందికి సూచనలు చేస్తున్న ఆర్ఓ సూర్యకళ

గజపతినగరం రూరల్: ఈ నెల 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ ను పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల సిబ్బందికి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) సూర్యకళ సూచించా రు. మండల కేంద్రంలో ఎన్నికల సిబ్బందితో శనివారం ఆమె సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవీఎంలపై సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాలు సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. ఈవీఎంల కమిషనింగ్ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్‌పోలింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ప్రణాళికతో విజయవంతంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈనెల 5,6,7 తేదీల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు, ప్రస్తుతం శిక్షణ ఇస్తున్న కేంద్రాల్లోనే పెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తహసీల్దార్ రమేష్ పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

చీపురుపల్లి: వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల కోసం నిర్వహిస్తున్న శ్రీమద్భగవద్గీత, నైతిక విద్య, హైందవ ధర్మ విషయ బోధనా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గీతా సత్సంగ్ సేవా సభ్యులు కోరారు. పట్టణంలోని కొత్తగవిడివీధిలో గల గీతా మందిరంలో ఈ నెల 26 వరకు నిర్వహించనున్న తరగతులను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇరవై రోజుల శిక్షణ పూర్తయిన తర్వాత 27వ తేదీన పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సత్సంగ్ తరగతులకు పంపించాలని కోరారు.

మేలు చేసిన వారిని మరచిపోవద్దు

ప్రచార పర్వం

సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అయిదేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ మంచి జరిగిందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని గుర్తుంచుకుని సార్వత్రిక ఎన్ని కల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని ఆ పార్టీ నాయకులు ప్రజలను కోరారు. చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స సత్యనారాయణ, బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, విజయనగరం, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీలక్ష్మి తరఫున వారి కుటుంబ సభ్యులు, నాయకులు శనివారం పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ, ఉపాధి పనులు చేసే ప్రాంతాలకు వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

– సాక్షి నెట్‌వర్క్



మెరకముడిదాం: భగీరథపురంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న బొత్స సందీప్



చీపురుపల్లి: రామలింగాపురంలో ఉపాధి పనుల వద్ద ప్రచారం చేస్తున్న నాయకులు



బొండపల్లి: గొట్లాంలో ఉపాధి పనుల వద్ద మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిన్నంనాయుడు



గజపతినగరం: గజపతినగరంలో ప్రచారం చేస్తున్న బొత్స సాయిగురునాయుడు,తదితరులు



గంట్యాడ: గింజేరులో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్‌కుమార్, జెడ్పీటీసీ నరసింహమూర్తి



లక్కవరపుకోట: ఎల్.కోట బీసీ కాలనీలో ప్రచారంలో భాగంగా యువత, స్థానికులతో జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ



గుర్ల: చోదవరంలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం చేస్తున్న కె.వి.సూర్యనారాయణరాజు



చీపురుపల్లి రూరల్: గరివిడిలో ప్రచారం నిర్వహిస్తున్న బొత్స సందీప్, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, తదితరులు



లక్కవరపుకోట: ఎల్.కోటలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు,జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి